పూజారులతో సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అనిల్‌కుమార్

జాతర విజయవంతానికి సహకరించాలి

■ దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ ■ వనదేవతలకు పూజలు

తాడ్వాయి, జనవరి 3 : ఫిబ్రవరి నెలలో జరిగే సమ్మక్క-సారలమ్మల మహా జాతర విజయవంతానికి పూజారులు సహకరించాలని దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ కోరారు. పూజారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మేడారం గద్దెల ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జాతర సమయంలో ఎదుర్కుంటున్న ఇబ్బందులు, కల్పించాల్సిన సౌకర్యాలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు పూజ సమయంలో దేవాదాయ శాఖ సిబ్బందిని సహాయకులుగా ఉండేలా చూడాలని, పూజారుల కోసం భవనాన్ని నిర్మించాలని కమిషనర్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. సమావేశంలో పూజారులు మునీందర్, కృష్ణయ్య, గోపాల్‌రావు, సారయ్య, కిరణ్, సురేందర్, మహేశ్, అరుణ్, భోజారావు, రమేశ్, వసంతరావు, లక్ష్మీనర్సు, పూర్ణచందర్, రఘుపతిరావు, నితిన్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వనదేతలకు పూజలు

వనదేవతలు మేడారం సమ్మక్క-సారలమ్మలను బుధవారం దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆ శాఖ అధికారులు, అమ్మవార్ల పూజారులు డోలి వాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికి తల్లుల గద్దెల వద్దకు తీసుకెళ్లారు. సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపై పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, నూతన వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు ప్రసాదంతో పాటు అమ్మవారి వస్త్రాలను బహూకరించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

■ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

కృష్ణకాలనీ/రేగొండ, జనవరి 3 : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం ఆయన గణపురం మండలం చెల్పూరు, రేగొండ మండలం రంగయ్యపల్లి, రేపాక, గోరికొత్తపల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని తెలిపారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ ఉచిత సేవల పథకం అమలు చేసినట్లు గుర్తు చేశారు. ఆరు గ్యారంటీల్లో మిగిలిన వాటిని నెరవేర్చేందుకే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన వంద రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. అలాగే 200 యూనిట్లలోపు విద్యుత్ వాడిన వారికి ఉచిత కరెంట్ పథకం అమలు చేస్తామని, దళిత, గిరిజన వాడల్లో మీటర్లు లేవని బాధపడొద్దన్నారు. అవసరమైతే మీటర్లు ఏర్పాటు చేయించి ఉచిత కరెంటు అమలు చేస్తామన్నారు. అధికారులు కూడా అంకిత భావంతో పని చేస్తూ ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుండి ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు చేరవేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో గణపురం, రేగొండ మండలాల ప్రత్యేకాధికారులు పురుషోత్తం, శామ్యూల్, ఎంపీడీవోలు అరుంధతి, సురేందర్, ఎంపీపీలు కావటి రజితా రవీందర్, పొన్నం లక్ష్మి, వైస్ ఎంపీపీ అశోక్, జడ్పీటీసీ సాయిని విజయ, తహసీల్దార్లు సతీశ్‌కుమార్, సత్యనారాయణస్వామి, గణపురం సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సుదర్మ మలహాల్‌రావు, ఏవో వాసుదేవరెడ్డి, సర్పంచులు పాతపల్లి సంతోష్, సంధ్య, తిరుపతి, ఎంపీటీసీలు సునీత, సుజాత కాంగ్రెస్ నాయకులు కిష్టయ్య, ఇప్పకాయల నర్సయ్య, పత్రి ప్రభాకర్, మేకల భిక్షపతి, పొన్నం రవి, పట్టెం శంకర్, బండి మహేందర్, బ్రహ్మం పాల్గొన్నారు.

చెల్పూరులో మాట్లాడుతున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

క్రీడలతోనే క్రమశిక్షణ : ఎమ్మెల్యే

చిట్యాల : క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం పొందడమే కాకుండా క్రమశిక్షణ అలవడుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో శ్రీసమ్మక్క-సారక్క హెరిటేజ్ ఆధ్వర్యంలో ఏబీవీపీ సమక్షంలో నాలుగు రోజులపాటు జిల్లా స్థాయిలో పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామీణస్థాయి నుంచి మంచి క్రీడాకారులు పుట్టుకొస్తారని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాంబాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజ్‌కుమార్, ఎంఈవో రఘుపతి, సర్పంచ్ పూర్ణచందర్‌రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మ, కో ఆప్షన్ మెంబర్ ఎండీ రాజమహ్మద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

భూ సేకరణ నమూనాను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

పారదర్శకంగా భూ సర్వే

■ ఈ నెలాఖరులోగా పరిహారం ■ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

కృష్ణకాలనీ, జనవరి 3 : ములుగు జిల్లా రామప్ప సరస్సు నుంచి గణపురం చెరువు ఆయకట్టు నిర్మాణానికి పారదర్శకంగా భూ సేకరణ సర్వే చేపడుతామని, ఏ ఒక్క రైతుకు నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. బుధవారం నీటి పారుదల శాఖ అధికారులతో గణపురం మండలం బుద్దారంలోని భూ సేకరణ నమునాను కలెక్టర్ పరిశీలించి, సర్వేపై రైతుల అపోహలను నివృత్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల పథకం ఫీడర్ ఛానల్ రామప్ప చెరువు నుంచి గణపురం చెరువుకు 2.6 కి.మీ. వద్ద అందించడం వల్ల మరింత భూమి సాగులోకి వస్తుందని, దీనికోసం 7.24 ఎకరాల భూమి అవసరమవుతుందని, రైతులు సహకరించాలని కోరారు. రైతుల అభ్యంతరాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, భూ సర్వే ప్రక్రియ మొత్తం వీడియో రికార్డింగ్ చేస్తామని, ఆ తర్వాతే సేకరణ ప్రారంభిస్తామన్నారు. అలాగే భూపాలపల్లి మండలం గొల్లబుద్దారం శివారులో 126 ఎకరాలకు సాగునీరందించేందుకు నిర్మించిన కాఫర్ డ్యాం భూ సేకరణలో 12.30 ఎకరాలు నష్టపోయిన రైతులకు ఈ నెల చివరి నాటికి నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎస్‌డీసీఎల్‌ఏ డీ నారాయణ, గణపురం, భూపాలపల్లి తహసీల్దార్లు సతీశ్‌కుమార్, శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎంపీడీవో మృతి

శ్రీధర్ (ఫైల్)

మంగపేట, జనవరి 3 : మంగపేట ఎంపీడీవో కర్నాటి శ్రీధర్ బుధవారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు, సహచరుల కథనం ప్రకారం గత 31న చాతిలో ఇబ్బందిగా ఉందంటూ శ్రీధర్ అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న క్రమంలోనే గుండె పోటుకు గురై మృతి చెందాడు. మృతదేహాన్ని ఆయన స్వగ్రామమైన ఖమ్మం జిల్లా మధిరకు తరలించారు. ఆయనకు భార్య, ఓ కూతురు ఉన్నారు.

మండలానికి తీరనిలోటు : మంత్రి సీతక్క

ఎంపీడీవో శ్రీధర్ మృతి మండలానికి తీరని లోటని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మూడేళ్లుగా ఎంపీడీవోగా పని చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేసిన ఆయన మృతి చెందడం బాధాకరమంటూ మంత్రి సంతాపం తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited Parkal Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Akudari Shekar S/o Komuraiah Resident of H.No. 3-42, Nimmagudem, Mutharam Mandal, Mahadevpur, Jayashankar Bhupalpally Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agreements, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ సబ్‌జిల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లా/జిల్లా ప్రజాపరిషత్ జయశంకర్ భూపాలపల్లి రెవెన్యూ మండలం/మండల పరిషత్ కాటారం గ్రామపంచాయితీ కాటారం, రెవెన్యూ గ్రామము కాటారం గ్రామ శివారులోని ఖాళీ నివేశన స్థలం. సర్వేనెం. 111/2, విస్తీర్ణం: 242 చ.గ.లు సరియగు 202.34 చ.మీ.లు, హద్దులు తూర్పు: కొండగొర్ల చిన్న సమ్మయ్య గారి ఖాళీస్థలం, పడమర: కొండగొర్ల చిన్న సమ్మయ్య గారి ఖాళీస్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కొండగొర్ల చంద్రయ్య గారి ఖాళీస్థలం.

Sd/- NALLELLA SURENDER, NALLELLA SUHAS
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

సీఆర్పీఎఫ్ క్యాంపుల తనిఖీ

అధికారులతో మాట్లాడుతున్న చారుసిన్హా

కాటారం, జనవరి 3 : మండల కేంద్రంలోని కాటారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న సీఆర్పీఎఫ్ 58 బెటాలియన్ క్యాంపుతో పాటు మహాముత్తారం, మహదేవపూర్ ఠాణాల్లో ఉన్న క్యాంపులను సీఆర్పీఎఫ్ సౌత్ సెక్టార్ ఐజీ చారుసిన్హా బుధవారం తనిఖీ చేశారు. ఎస్పీ కిరణ్‌ఖరే, ఓఎస్డీ అశోక్‌కుమార్, సీఆర్పీఎఫ్ 58 బెటాలియన్ కమాండెంట్ మోహన్, సెకండ్ ఇన్ కమాండెంట్ మణి జీ నాయర్‌తో కలిసి క్యాంపుల్లో ఉన్న వసతి సౌకర్యాలు, సమస్యలను పరిశీలించారు. శాంతిభద్రతలు, పార్లమెంట్ ఎన్నికలు, మావోయిస్టుల కట్టడికి తీసుకుంటున్న చర్యలపై సివిల్, సీఆర్పీఎఫ్ అధికారులతో మాట్లాడారు. క్యాంపుల ఆవరణలో మొక్కలు నాటారు. ఆయన వెంట కాటారం డీఎస్పీ గడ్డం రాంమోహన్‌రెడ్డి, సీఐ రంజిత్‌రావు, ఎస్సై అభినవ్, సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి ఉన్నారు.

సాంకేతిక రంగంలో రాణించాలి

■ రీజనల్ ఇగ్నైట్ ఫెస్ట్‌లో వక్తలు
■ పాల్గొన్న మూడు జిల్లాల విద్యార్థులు

ఫ్లోర్ ఆర్ట్‌ను తిలకిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

ఏటూరునాగారం, జనవరి 3 : విద్యార్థులు సాంకేతిక రంగంలో రాణించాలని, మంచి పరిజ్ఞానం పొందాలని గిరిజన గురుకులాల ఆర్‌సీవో అగస్టీన్, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ విజయ, సర్పంచ్ ఈసం రామ్మూర్తి సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన గురుకుల క్రీడా పాఠశాలలో బుధవారం రీజినల్ స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్‌ను ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన 13 కళాశాలలు, పాఠశాలల నుంచి 966 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈవెంట్లలో ప్రతిభ చూపాలన్నారు. ప్రిన్సిపాల్ రాజారాం మాట్లాడుతూ ఇక్కడ నిర్వహిస్తున్న 24 ఈవెంట్లలో ప్రతిభ కనబర్చిన వారిని భద్రాచలంలో జరిగే రాష్ట్ర స్థాయి ఫెస్ట్‌కు పంపిస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఈవెంట్లతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మృతుల కుటుంబాలకు పరామర్శ

మల్హర్, జనవరి 3 : మండలంలోని రుద్రారం గ్రామంలో ఉప సర్పంచ్ బుడిగె వెంకటేశ్ తల్లి వెంకటమ్మ, బట్టు వెంకయ్య కూతురు రమ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుబాలను బుధవారం పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, సర్పంచ్ పొండాల ధనలక్ష్మీ నారాయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

సమన్వయంతో ముందుకు సాగాలి

ఏటూరునాగారం, జనవరి 3 : ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి సమన్వయంతో ముందుకు సాగాలని ఏఎస్పీ సంకీర్త్ అన్నారు. రెండు రోజుల క్రితం బైరి నరేశ్, అయ్యప్ప మాలధారుల మధ్య గొడవ జరగడం, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేయడంపై బుధవారం ఆయన సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. అయ్యప్ప మాలధారులు, అర్చకులు, దళిత సంఘాల నాయకులు జరిగిన సంఘటనపై ఏఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభలు, సమావేశాలు నిర్వహిస్తే ముందుగా సమాచారం ఇస్తే తాము కూడా రక్షణ కల్పిస్తామన్నారు. గతంలో బైరి నరేశ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వల్లే తాము అక్కడికి వెళ్లామని, వారి సమావేశంపై తమకు ఎలాంటి అభ్యంతరంలేదని అయ్యప్ప మాలధారులు, అర్చకులు ఏఎస్పీకి వివరించారు. సమావేశంలో సీఐ రాజు, ఎస్సై కృష్ణ ప్రసాద్, మాలధారులు దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పూలేకు ఘన నివాళి

■ ములుగు, జయశంకర్ జిల్లాల్లో సావిత్రీబాయి జయంతి
■ చిత్ర పటాలకు పూలమాలలు వేసి సేవలను కొనియాడిన నేతలు

సావిత్రి బాయి పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

ములుగు రూరల్/ ఏటూరునాగారం/ కృష్ణకాలనీ/ మహాముత్తారం/ మహదేవపూర్/ మల్హర్, జనవరి 3 : చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళల కోసం చేసిన సేవలను కొనియాడారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ అహ్మద్‌పాషా, నాయకులు పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో జయంతి నిర్వహించగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో టీపీటీఎఫ్ సంఘం నిర్వహించింది. కార్యక్రమాల్లో ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేఈ సిబ్బంది, దళిత సంఘాల నాయకులు వావిలాల స్వామి, నెగరకంటి సురేశ్, తిప్పనపల్లి సుదర్శన్, పరికి శ్రీనివాస్, చిట్టిమల్ల సమ్మయ్య, గోస్కుల రాంబాబు, దీకొండ కాంతారావు, జాడి రాంబాబు, కావిరి సంతోష్, కావిరి అర్జున్, మాదిరి రాంబాబు, కర్నె రమేశ్, కర్నె వెంకటేశ్, పరికి వేణుగోపాల్, కుమ్మరి రాంబాబు, ఆకుదారి గంగాధర్ పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేతకానీ మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా కమిటీ, సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐఎస్‌ఎఫ్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, ఎస్సీ బాలికల ఎస్‌ఎంహెచ్ వసతి గృహంలో ఎస్‌ఎఫ్‌ఐ, సీపీఎం జిల్లా కార్యాలయంలో ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో నేతకానీ కులసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుమాస భూమయ్య, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోగుల మదన్ మోహన్, మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకుడు బడితల వెంకటస్వామి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరేళ్ల జోసఫ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్ నాని, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు, ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయలక్ష్మి, ప్రీతి పాల్గొన్నారు. మహాముత్తారం మండల కేంద్రంలో రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి నివాళులర్పించారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరుశరాములు ఆధ్వర్యంలో, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పూలే చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జున్ను విజయ్‌కుమార్, హెచ్‌ఎం బొల్లం సతీశ్ పాల్గొన్నారు. మల్హర్ మండలం తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వేడుక లు నిర్వహించగా ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లాలో పర్యటించిన టాటా ట్రస్ట్ సభ్యులు

జగ్గన్నపేట అంగన్‌వాడీలో టాటా ట్రస్ట్ సభ్యులు, డీడబ్ల్యూవో, సీడీపీవో

ములుగురూరల్/ గోవిందరావుపేట, జనవరి 3 : ములుగు జిల్లాలో హైదరాబాద్ కేంద్రం టాటా ట్రస్ట్ సభ్యులు పర్యటించారు. ముందుగా వారు కలెక్టర్ ఇలా త్రిపాఠిని వారు కలిశారు. ఈ మేరకు కలెక్టర్ వారికి జిల్లా, గ్రామాల పరిస్థితులను వివరించారు. అనంతరం వారు ములుగు మండలం మదనపల్లి, జగ్గన్నపేట, గోవిందరావుపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, పశు వైద్యశాలలను సందర్శించారు. గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి కావాలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ సిబ్బంది నూతన భవనాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా టాటా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా జిల్లాలో అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఏఎన్‌డీపీ యూనిట్ ఏర్పాటుకు పూర్తి వివరాలందించాలని అధికారులను కోరారు. రీజనల్ మేనేజర్ భగీరథగోప్, మధుసూదన్‌రావు, వెంకట్‌రావు, జిల్లా సంక్షేమాధికారి ప్రేమలత, విజయ్ భాస్కర్, మల్లీశ్వరి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

CHANGE OF NAME

I, DUDIPALA RAMREDDY (New Name) Previously called DUDIPALA RAMU (Old Name), R/o H.No. 4-74, Vill: Mailaram, Mdl: Shyampet, Hanumakonda Dist.-506319. T.S India and solemnly declare.

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

CHANGE OF NAME

I, ALTAF AHMED MOHAMMED, F/o. ARHAM AHMED (Given name), and MOHAMMED (Surname) holding Passport No. V6804434 issued at RIYADH, SAUDI ARABIA, on 07/06/2022, hereby announce to change my minor son's name as ARHAM ALTAF (Given name), and MOHAMMED (Surname) R/o. H.No. 3-1-259, Kakatiya Colony, Hanamkonda, Warangal, TS., India for all future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

గుడుంబా స్థావరాలపై దాడులు

తాడ్వాయి, జనవరి 3 : మండలంలోని నార్లాపూర్ గ్రామంలోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, టాస్క్‌ఫోర్ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మద్య నియంత్రణ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి, వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు ఆదేశాల మేరకు నార్లాపూర్, రెడ్డిగూడెం, గోవిందరావుపేట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలోని గుడుంబా స్థావరాలపై దాడులు చేసి ముగ్గురిపై కేసు నమోదుతో పాటు 1500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామని, 15 లీటర్ల గుడుంబా, 10 కేజీల పటికను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. స్టేట్ టాస్క్‌ఫోర్స్ సీఐ లతీఫ్, జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ రాజసమ్మయ్య, కిషోర్‌బాబు, రాజన్న పాల్గొన్నట్లు తెలిపారు.

మహిళ పై గొడ్డలితో దాడి

తీవ్రగాయాలతో మృతి



మృతి చెందిన నల్ల పద్మ (ఫైల్)

మహదేవపూర్, జనవరి 3 : మహిళపై ఓ వ్యక్తి గొడ్డలితో దాడి చేయగా మృతి చెందిన ఘటన మండలంలోని అంబట్‌పల్లిలో బుధవారం జరిగింది. సీఐ కిరణ్ కుమార్, ఎస్సై రాజ్ కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పుట్ట నర్సింహస్వామి భార్యతో అదే గ్రామానికి చెందిన నల్ల అవినాశ్‌కు వివాహేతర సంబంధం ఉందని అనుమానించాడు. కోపంతో నర్సింహస్వామి గొడ్డలి పట్టుకొని దాడి చేసేందుకు అవినాశ్ ఇంటికి వెళ్లగా అతడు తప్పించుకున్నాడు. అడ్డుగా వచ్చిన అతడి తల్లి నల్ల పద్మ (45)పై నర్సింహస్వామి గొడ్డలితో దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను మండల కేంద్రంలోని దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందింది. మృతురాలి భర్త భూమయ్య ఫి ర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దరఖాస్తులకు రసీదు ఇవ్వాలి

■ ములుగు అదనపు కలెక్టర్ శ్రీజ
■ ఐదోరోజూ కొనసాగిన 'ప్రజా పాలన'



గోవిందరావుపేట : దరఖాస్తును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ

గోవిందరావుపేట/ఏటూరునాగారం/వాజేడు/ వెంకటాపురం(నూ)/వెంకటాపూర్/కన్నాయిగూడెం/మహదేవపూర్/కాటారం, జనవరి 3 : ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ అధికారులు రసీదు ఇవ్వాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. బుధవారం ఆమె మండలంలోని మొట్లగూడెంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. లబ్ధిదారులందరికీ పథకాలు అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఆమె వెంట డీపీవో కొండా వెంకయ్య ఉన్నారు. ఏటూరునాగారం మండలంలో ఏటూరునాగారం గ్రామ పంచాయతీ మినహా అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారంతో ప్రజా పాలన కార్యక్రమాలు ముగిశాయి. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ సృజన్‌కుమార్, ఎంపీడీవో కుమార్, వ్యవసాయశాఖ అధికారి వేణుగోపాల్, సర్పంచ్‌లు రామ్మూర్తి, దొడ్డ కృష్ణ, వంక దేవేందర్, పంచాయతీ కార్యదర్శులు రమాదేవి పాల్గొన్నారు. వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలో ఎంపీపీ శ్యామల శారద, జడ్పీటీసీ తల్లడి పుష్పలత ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ధర్మవరం, గుమ్మడిదొడ్డి తదితర గ్రామాల్లో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, ఎంపీవో శ్రీకాంత్‌నాయుడు, గిర్దావర్ కేసరి రాజు, గుమ్మడిదొడ్డి సర్పంచ్ పాయం జయలక్ష్మి పాల్గొన్నారు. వెంకటాపురం(నూగూరు) మండలం ఎదిర, బర్లగూడెం, సూరవీరు, వెంకటాపురం జీపీల్లో అధికారులు ప్రజాల పాలన దరఖాస్తులను ప్రజల నుండి బుధవారం స్వీకరించారు. జడ్పీటీసీ పాయం రమణ పరిశీలించారు. ఎంపీడీవో అడ్డూరి బాబు, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీవో హనుమంతరావు, విద్యుత్ శాఖ ఏఈ సునీల్, ఏవో నర్సింహారావు పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలంలోని పాలంపేటలో 675, నల్లగుంటలో 48, అడవి రంగాపూర్ 428, ఎల్లారెడ్డిపల్లిలో 250 దరఖాస్తులను స్వీకరించినట్లు మండల ప్రత్యేకాధికారి పిల్లి శ్రీపతి తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శివకుమార్, ఎస్సై చల్లా రాజు, సర్పంచ్‌లు మందల సుచరితా శ్రీధర్‌రెడ్డి, మేకల మహేందర్, డోలి రజితా శ్రీనివాస్ పాల్గొన్నారు. కన్నాయిగూడెం మండలంలో బుధవారం నాటికి 3,817 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మహదేవపూర్ మండల కేంద్రంతో పాటు బ్రాహ్మణపల్లి, బెగ్లూర్ గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తుల ప్రక్రియను మండల ప్రత్యేకాధికారి సుధీర్‌కుమార్, ఎంపీడీవో రవీంద్రనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఎంపీవో ప్రసాద్, బ్రాహ్మణపల్లి సర్పంచులు ఎరవల్లి నరసింగరావు, సమ్మక్క పాల్గొన్నారు. కాటారం మండలంలో బుధవారం వరకు 10,905 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీవో ఉపేంద్రయ్య తెలిపారు.

సమన్వయంతోనే సమస్యల పరిష్కారం

మల్హర్, జనవరి 3: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగితేనే గ్రామాల్లో సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు అన్నారు. బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సరుకులు అంగన్‌వాడీ కేంద్రాల్లో దిగడంలేదని ఎంపీటీసీ నాగరాణి, అన్నారంపల్లి సర్పంచ్ జగన్నాయక్ చెప్పగా చర్యలు తీసుకుంటామని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరస్వతి తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ అయిత కోమలా రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ బడితల స్వరూప, రావుల కల్పనామొగిలి, భూక్యా స్వప్న, అయూబ్‌ఖాన్, లింగమూర్తి, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా హాస్టల్ తనిఖీ

మల్హర్, జనవరి 3 : మండలంలోని దబ్బగట్టులోని కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని బుధవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతులు, సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరు, పిల్లల హాజరు, వంట గది, స్టోర్ రూమ్, నీటి సౌకర్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, మెనూ ప్రకారం వంటలు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్‌ఐ సరిత, వెన్నెల, ఉపాధ్యాయులు ఉన్నారు.

అంగన్‌వాడీ టీచర్ శ్రీలతకు సన్మానం

కాటారం, జనవరి 3 : సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా కాళేశ్వరం జోనల్ లెవల్ ఉత్తమ మహిళా ఉద్యోగులను ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. జిల్లా కేంద్రంలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ధన్వాడ గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ కారంగుల శ్రీలత సేవలను గుర్తించి ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు. అలాగే ఏఈవో ఆస్మా రైతులకు అందించిన సేవలను గుర్తించి సన్మానించారు.

సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

కాటారం, జనవరి 3: ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందిగా మారిన సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి అన్నారు. మండలంలోని ఒడిపిలవంచ జడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో బుధవారం టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించారు. తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల జీవిత భద్రతకు పెనుముప్పుగా సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని తిరుపతి డిమాండ్ చేశారు.